---

జోజో... జోజో.. జోజో ... జోజో...

కలకాలమీ కలత నిలిచేది కాదు కనుమూసి కాసేపు నిదిరించు బాబు నిదిరించు బాబూ

కలకాలమీ కలత నిలిచేది కాదు

పెంచింది పెద్దమ్మ ముద్దార నిన్ను మమకారమొకసారి మరచునా తాను

త్వరలోనే మనమంతా కలిసేము బాబు ॥2॥

మదిలోన ఆ చింత మానరా నా తండ్రి కనుమూసి కాసేపు నిదురించు బాబు

జోజో.. జోజో... జోజో... జోజో....

చలచల్లగా సాగు సంసారమందుచెలరేగె మా పోరు నలిగావు నీవు

మా నేరముల సెల్ల మన్నించు బాబు ॥2॥

మదిలోన ఆ చింత మానరా నా తండ్రి కలకాలమీ కలత నిలిచేది కాదు

కనుమూసి కాసేపు నిదిరించు బాబు నిదిరించు బాబూ కలకాలమీ కలత నిలిచేది కాదు

జోజో.. జోజో... జోజో... జోజో....

www.telugulyrics.org